

మొక్క నాటుతున్న ఎంపీపీ వడితె జీజా



ప్రదర్శనలో గురుకుల పాఠశాల చిన్నారులు

# పరిసరాల పరిశుభ్రతతో ఆరోగ్యం

## నినదించిన విద్యార్థి లోకం

**రెంటచింతల, న్యూస్‌టుడే:** పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని కోరుతూ బుధవారం పలు పాఠశాలల చిన్నారులు రెంటచింతలలో ప్రదర్శన నిర్వహించారు. స్థానిక ఎంపీపీ వడితె జీజా గిరిజన గురుకుల పాఠశాల ప్రాంగణంలో మొక్కలు నాటారు. రామకృష్ణ గురుకుల పాఠశాల బాల బాలికలు వీధులలో డప్పులతో నినాదాలు చేసుకుంటూ ప్రదర్శన చేపట్టారు. సెయింట్ జోసఫ్ ఉన్నత పాఠశాల చిన్నారులు ప్రాంగణంలో పిచ్చిమొక్కలు తొలగించారు. జెట్టిపాలెంలో జరిగిన ప్రదర్శనలో ఆదర్శ పాఠశాల బాలబాలికలు పాల్గొన్నారు. ఆయా పాఠశాలలో జరిగిన ఉత్సవాలలో మండల ఉపాధ్యక్షుడు గొంటు సుమంత్‌రెడ్డి, ఎంపీటీసీ సభ్యులు రాజ్‌కుమార్, ప్రిన్సిపల్ మోహన్, ఎ నాగేశ్వరరావు, ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు పాల్గొన్నారు.



ప్రతిజ్ఞ చేయిస్తున్న చైర్‌పర్సన్ మంగమ్మ

**మాచర్ల, న్యూస్‌టుడే:** పట్టణంలో సంపూర్ణ పారిశుధ్యం సాధించేందుకు కలిసికట్టుగా అడుగులు వేయాలని పురపాలక సంఘం ప్రజాప్రతినిధులు, అధికారులు పిలుపునిచ్చారు. బుధవారం కృష్ణవేణి టాలెంట్ పాఠశాలలో స్వచ్ఛతే సేవ కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో ఛైర్‌పర్సన్ మంగమ్మ, ఆర్‌ఓ ప్రభాకరరావు, పాఠశాల పర్యవేక్షకులు రామకృష్ణ, శ్రీధర్, డాక్టరు పార్వతయ్య తదితరులు పాల్గొన్నారు.

### కారంపూడిలో..

**కారంపూడి, న్యూస్‌టుడే :** పరిసరాల పరిశుభ్రతతో పాటు వ్యక్తిగత శుభ్రత పాటించటం వల్ల ప్రతిఒక్కరూ ఆరోగ్యంగా ఉంటారని ఏపీటీడబ్ల్యూఆర్ఎస్ ప్రిన్సిపల్ శివపార్వతి పేర్కొన్నారు. బుధవారం స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా పరిసరాల పరిశుభ్రతపై వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు ప్రదర్శన నిర్వహించారు. పాఠశాల నుంచి బస్టాండ్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించి ఎన్టీఆర్ విగ్రహం వద్ద రహదారిపై మానవహారం నిర్మించారు. ఈక్రమంలో పరిసరాల పరిశుభ్రత, వ్యక్తి గత పారిశుద్ధ్యంపై నినాదాలు చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు దుర్గాలక్ష్మి, వెంకటలక్ష్మి, ప్రమీల, సక్కనాయక్, నరేష్, శ్రీనివాసరావు పాల్గొన్నారు.



జెట్టిపాలెంలో ఆదర్శ పాఠశాల చిన్నారులు



ఆవరణలో పిచ్చిమొక్కలు తొలగిస్తున్న సెయింట్ జోసఫ్ పాఠశాల విద్యార్థులు



ఎన్టీఆర్ విగ్రహం వద్ద విద్యార్థుల మానవహారం